నవతెలంగాణ
నడుస్తున్న తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
శనివారం | ఆగస్టు 10, 2024 | www.navatelangana.com

బాసరకు ఎమ్మెల్యే సోదరుని సైకిల్ యాత్ర

నవతెలంగాణ-భైంసా

ఎమ్మెల్యే రామారావు పటేల్ గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడంతో మొక్కులో భాగంగా ఆయన సోదరుడు పవార్ దత్తాత్రేయ పటేల్ భైంసాలోని ఎమ్మెల్యే నివాసం నుండి బాసర అమ్మ వారి క్షేత్రం వరకు శుక్రవారం సైకిల్ యాత్ర చేపట్టారు. అనంతరం బిజెపి కార్యకర్తలతో కలిసి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిని దర్శించుకోవడానికి సైకిల్ యాత్ర ద్వారా రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్‌రెడ్డి, కోరి పోతన్న, గంటా శ్రీనివాస్, అనిల్, లక్ష్మారెడ్డి, నవీన్ ఉన్నారు.



మొక్కలు నాటిన ఎమ్మెల్యే వివేక్

మందమర్రి : మందమర్రి మోడల్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సారంగపల్లి గ్రామంలోని రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమా కల్యాణి తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఫ్రైడే -డ్రై డే సందర్భంగా స్వచ్ఛదనం - పచ్చదనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాందేని వెంకటేష్ , వార్డ్ ఆఫీసర్ తాటికొండ రాజయ్య, మున్సిపల్ సిబ్బంది వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



ఆ రోడ్డు..ఓ నరకం..!

- ఇరుక్కుపోతున్న బస్సులు..పడిపోతున్న వాహనదారులు
- అత్యవసరంలో సమయానికి ఆస్పత్రికి చేరుకోలేని పరిస్థితి
- అత్యంత అధ్వాన్నంగా మారిన కరంజి రోడ్డు
- మోకాళ్లలోతు గుంతలతో తరుచూ ప్రమాదాలు
- నిధులు మంజూరైనా..విడుదల కాని వైనం
- ఏండ్లుగా తిప్పలు పడుతున్న 40గ్రామాల ప్రజలు

ఆదిలాబాద్ జిల్లాలో ఓ ప్రధాన అంతరాష్ట్ర రహదారి ఇది. సుమారు 40గ్రామాల ప్రజల రాకపోకలకు ఇదే అత్యంత కీలక రహదారి. ప్రయాణానికి వీలుకాకుండా అత్యంత దుర్భరంగా మారడంతో ఈ రహదారి మీదుగా ప్రయాణం ఓ నరకాన్ని తలపిస్తోందని వాపోతున్నారు. పెద్ద పెద్ద గుంతలు..కంకరతేలిన రాళ్లతో పూర్తిగా గుంతలమయంగా మారడంతో ఈ దారి గుండా ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. ప్రభుత్వాల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధుల అలసత్వం..అధికారుల పట్టింపులేని కారణంగా వివిధ గ్రామాల ప్రజలు నిత్యనరకాన్ని అనుభవిస్తున్నారు. ఎప్పుడో 20ఏండ్ల క్రితం వేసిన ఈ రహదారికి మళ్లీ అతీగతి లేకుండా పోయింది. ఆ దారి గుండా జిల్లా కేంద్రానికి రావాలన్నా..వారి ఊరి నుంచి మరో గ్రామానికి వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం కారణంగా బొక్కలు అరుగుతున్నాయని..అర్థో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, తాంసి

ఆదిలాబాద్ నుంచి భీంపూర్ మండలానికి వెళ్లాలంటే అక్కడి ప్రజలు నిత్య నరకాన్ని అనుభవిస్తున్నారు. పూర్తిగా గుంతలమయంగా మారిన ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి. ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే వామ్మో అని భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఏదేని సామగ్రి తీసుకొని వెళ్లాలంటే అద్దె వాహనాలు సైతం ఈ రోడ్డు గుండా వచ్చేందుకు విముఖత చూపిస్తుంటారు. ఎప్పుడో 20ఏండ్ల క్రితం వేసిన ఈ రోడ్డును పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని జందాపూర్- నుంచి కరంజి వరకు సుమారు సుమారు 40కి.మి దూరం ఉంది. ఇప్పటికే జందాపూర్ నుంచి భీంపూర్ మండల కేంద్రం వరకు రెండు వరుసల రహదారి పూర్తయింది. నిపాని నుంచి భీంపూర్ మధ్యలో ఓ మూడు కిలో మీటర్లు రోడ్డును అలాగే వదిలేశారు. భీంపూర్ తర్వాత వచ్చే ధనోర నుంచి కరంజి వరకు సుమారు 16కి.మి దూరం రోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు గుండా బస్సులో ధనోర నుంచి కరంజికి వెళ్లాలంటే గంటపైనే సమయం పడుతుంది. బస్సులు, ఇతర వాహనాలు ఎక్కడ మధ్యలో ఆగిపోతాయోనని భయం కూడా వెంటాడుతోంది. అడుగుతీసి అడుగులో మోకాళ్లలోతు గుంతలు ఉండటంతో బస్సులు రెండు సార్లు అదుపు తప్పాయి. పలువురు వాహనదారులు తీవ్రంగా గాయపడిన సందర్భాలున్నాయి. అదుపు తప్పితే ప్రమాదం తప్పదనే భావన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా అటు వైపు సుమారు 40 గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాలంటే ఈ రోడ్డు గుండానే రావాల్సి ఉంటుంది. అత్యవసరంలో ఆసుపత్రికి వెళ్లాలంటే సమయానికి చేరుకోలేని పరిస్థితి ఉంది. కనీసం అంబులెన్సులు కూడా సమయానికి చేరుకోలేని పరిస్థితి. వర్షాకాలంలో మరింత దుర్భరంగా మారుతోంది. గుంతల్లో నీళ్ల నిల్వ ఉండటంతో ఎక్కడ ఏ గుంత ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాల బారినపడటం సాధారణ విషయంగా మారింది.



నిధులు మంజూరైనా..నిర్మాణంలో నిర్లక్ష్యం..!

అత్యంత దుర్భరంగా ఉన్న కరంజి రోడ్డును పునర్నిర్మించాలని ఆయా గ్రామాల నుంచి డిమాండ్లు వెల్లువెత్తాయి. 2022లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 16కి.మి రోడ్డు నిర్మాణానికి రూ.18కోట్లు మంజూరుచేసింది. కానీ సకాలంలో నిధులు విడుదల చేయని కారణంగా గుత్తేదారులు పనులు ప్రారంభించడానికి ముందుకురాలేదు. దీంతో ప్రభుత్వం నిధులు మంజూరుచేసినా విడుదల చేయని కారణంగా రోడ్డు నిర్మాణానికి నోచుకోవడం లేదు. 20ఏండ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్డు కేవలం ఓ ఐదేండ్లు మాత్రమే రాకపోకలకు సులువుగా ఉంది. ఆ తర్వాత గుంతలు పడటంతో అప్పటి నుంచి సుమారు పదిహేనేండ్లుగా అటువైపు గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాలంటే తిప్పలు పడుతున్నారు. కేవలం ప్రయాణానికి కాకుండా ఇంటికి, వ్యవసాయానికి, ఇతరాత్ర పనులకు అవసరమయ్యే సామగ్రిని తీసుకెళ్లేందుకు కూడా నానా అవస్థలు పడుతున్నారు. ధనోర నుంచి కరంజి వరకు బస్సు ప్రయాణం కనీసం గంట సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దృష్టిసారించి ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది : స్వామి, అంతర్గాం, భీంపూర్ మండలం



రోడ్డు బాగాలేకపోవడంతో ఊరి నుంచి వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పెద్ద గుంతలు ఉండటంతో ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురైన సందర్భాలున్నాయి. రోడ్డు కోసం నిధులు మంజూరయ్యాయని తెలిసింది. వెంటనే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని నిర్మాణం చేపడితే బాగుంటుంది.

జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే అవస్థలు : సతీష్‌యాదవ్, కరంజి



ఏదేని పని నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే రోడ్డు కారణంగానే భయపడాల్సి వస్తోంది. మా ఊరి నుంచి సుమారు 40కిలోమీటర్లు ప్రయాణించాలంటే చాలా అవస్థలు పడాల్సి వస్తోంది. పెద్ద గుంతలు ఉండటంతో ఈ రోడ్డుపై పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. వాహనదారులు సైతం ఇటువైపు రావాలంటే చాలా ఇబ్బందులు పడుతుంటారు. అధికారులు వెంటనే ఈ రోడ్డు నిర్మాణం చేపడితే బాగుంటుంది.

సింగరేణికి నూతన బొగ్గు గనులు కేటాయించాలి



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణికి నూతన బొగ్గు గనులు కేటాయించి సంస్థ అస్తిత్వాన్ని కాపాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్‌బోర్డు శాశ్వత సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శుక్రవారం గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ఆర్కే న్యూటెక్ గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పజెబుతుండడతో ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడుతున్నాయన్నారు. తెలంగాణ ప్రాంతంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో వెలువడే బొగ్గునిక్షేపాలను ప్రైవేటీకరణ పేరుతో ప్రైవేట్ రంగ సంస్థలకు కేటాయించడాన్ని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రైవేటీకరించడం వల్ల సింగరేణి సంస్థ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. కార్మికుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడుతుందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఏర్పడిన బొగ్గు నిక్షేపాలను నామినేషన్ పద్ధతిలో సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి 7 నెలలు గడుస్తున్నప్పటికీ యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వకపోవడంతో స్ట్రక్చర్ సమావేశాలు జరగక కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే గుర్తింపు పత్రం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంపత్, పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయకులు సకినాల నర్సయ్య, చంద్రమౌళి, వెంకటేశం, అక్రమ్ పాషా, జంపయ్య, కోడిపుంజుల రాజయ్య, శంకర్‌రెడ్డి, శ్రీకాంత్, రాజకుమార్, షాకీర్ పాల్గొన్నారు.

మాదారంలో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-తాండూర్

మాదారం టౌన్‌షిప్ రాజీవ్‌నగర్‌లో శుక్రవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో రాదండి లక్ష్మికి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ప్రమాదశావత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో ప్రమాదం సంభవించింది. సిలిండర్ పేలిన సమయంలో కుటుంబ సభ్యులెవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. ఇంటికి మంటలు వ్యాపించడంతో స్థానికులు గమనించి బిందెలు, బకెట్లతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నాలు చేశారు. అయినా అప్పటికే నష్టం జరిగిపోయింది. స్థానికులు బెల్లంపల్లి ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది సమయానికి చేరుకొని మంటలను ఆర్పేసి మంటల ఉధృతిని తగ్గించారు. దీంతో మంటలు పక్క ఇంటికి వ్యాపించకుండా ఆగిపోయాయి. అగ్ని ప్రమాదంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఘటనా స్థలాన్ని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, మాదారం ఎస్సై సౌజన్య, గ్రామ కార్యదర్శి సౌందర్య దగ్ధమైన ఇంటిని సందర్శించి బాధితురాలిని ఓదార్చారు. అగ్ని ప్రమాదంలో ఇంట్లో ఉన్న బీరువా, కూలర్, మంచాలు, నిత్యావసర సామాగ్రి దగ్ధమయ్యాయి. సుమారు లక్ష రూపాయలకుపైగా ఆస్తి నష్టం సంభవించిందని బాధితురాలు లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేసింది. అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితురాలికి ఎంపీడీవో శ్రీనివాస్ ఆర్థిక సాయం అందించారు. నిత్యావసర సరుకులకుగాను రూ.1016 నగదు అందించారు. బాధితురాలిని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఆయన తెలిపారు.

కేంద్ర విధానాలపై క్విట్ ఇండియా స్ఫూర్తితో పోరాటం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ వారికి అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయడమే కాకుండా ప్రజా వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విధానాలపై క్విట్ ఇండియా పోరాటం స్ఫూర్తితో ఉద్యమిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ వద్ద కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా తయారు చేశారని, 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చేందుకు మోడీ నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి రోజుకు 8 గంటల పనిదినాన్ని 12 గంటలకు పెంచనున్నారన్నారు. కార్మికులకు పోరాటం చేసే హక్కు ఉండదన్నారు. ఎన్నికల సమయంలో బిజెపి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, పైగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి.దివాకర్, జిల్లా ఉపాధ్యక్షులు పిడుగు శంకర్, కార్మికులు సుధాకర్, సత్తయ్య, దివాకర్, నారాయణ, శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సంబరాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని దుర్గానగర్‌లో సంబరాలు నిర్వహించారు. ముందుగా జెండావిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో టీఏజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లంక రాఘవులు మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ అవలంభిస్తున్న విధానాలతో ఆదివాసులు అడవులకు దూరం కావాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసులు అడవులను వెళ్లగొట్టి ప్రకృతి వనరులను, ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే యత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు మూలవాసులైన ఆదివాసులకు రక్షణ కల్పించాలని, లేకుంటే పతనం తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సంఘం నాయకులు రవి, దినేష్, నాని, గిజాబాయి, సుమన్‌బాయి పలువురు ఆదివాసులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో..

ఆదివాసుల హక్కుల పరిరక్షణకై పోరాడుదామని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వెంకట్‌నారాయణ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కొమురం భీం భవనంలో ఆదివాసీ దినోత్సవాన్ని మడావి గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌నారాయణ మాట్లాడుతూ ఆదివాసుల వీరోచిత పోరాట ఫలితంగా సాధించుకున్న చట్టబద్ధ హక్కులన్నీ పాలకవర్గాలు కుట్రలు చేస్తూ ఎత్తేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు గౌరాల సుభాష్, శ్యామ్, పిఓడబ్ల్యూ జిల్లా కన్వీనర్ దుర్గం కళావతి, జిల్లా నాయకులు పెర్క గంగమ్మ, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు దండేకర్ వామన్, పివైఎల్ జిల్లా నాయకులు మెస్రం మారుతీ పాల్గొన్నారు.

హాజీపూర్ : మండలంలోని మిట్టపెల్లి గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గ్రామ నాయక్‌పోడ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆదివాసులంటే అడవిలో నివసించే వారి జీవన విధానం అడవికే పరిమితమన్నారు. సంప్రదాయాలను ఎల్లవేళల కాపాడాలని కోరారు. గ్రామంలో ఆదివాసులకు ఆనాడు ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిపై హక్కులు కల్పించే విధంగా ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో నాయక్‌పోడ్ సంఘం అధ్యక్షులు పేరుమల్ల శేఖర్, తిరుపతి, జగన్, రాజ్‌కుమార్, తులసిరామ్ పాల్గొన్నారు.

కాసిపేట : మండల కేంద్రంతో పాటు సాలేగూడ, దేవాపూర్, రొట్టెపల్లి, కొండాపూర్ యాప తదితర గ్రామాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ ఆచార వ్యవహారాలను, సంప్రదాయాలను కాపాడుతూ రాబోయే తరానికి అందించాలని, యువత చదువుపై దృష్టి పెట్టి ఐక్యతగా ముందుకు వెళ్లాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సేన మండల అధ్యక్షులు మడావి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు మడావి గంగారాం, ఉపాధ్యక్షులు పెంద్రం శంకర్, పెంద్రం ప్రభాకర్, ప్రధాన తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సంద్ర భూమన్న, ఆత్రం జంగు, సెడ్మకి రాధ పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పోటీలు

మండలంలోని ముత్యపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పునస్కరించుకొని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి పదో తరగతి విద్యార్థి బిందు ప్రియ, ద్వితీయ బహుమతి ఎనిమిదో తరగతి విద్యార్థి హర్షిత్, తృతీయ బహుమతి ఏడోవ తరగతి విద్యార్థులు రామకృష్ణ, నరేందర్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండ శాంకరి, కృష్ణ గోపాల్, జ్యోతి, మాధవిలత, తిరుపతి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భైంసా : మండలంలోని ఇలేగాం గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని కుమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసులకు ప్రభుత్వం మరిన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణ చేపట్టి నాయక్‌పోడ్‌లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయక్ పోడ్ సంఘం అధ్యక్షులు అల్లకొండ మహేష్, ఉపాధ్యక్షులు కందరి రాజు, నాయకులు ఎర్రం నరేష్, సిరం సాయినాథ్, కుల పెద్దలు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్ : సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో..



కాసిపేటలో..

బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయాల కోసం ఉద్యమిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయాల సాధన కోసం ఉద్యమిస్తామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో ఆయన సంతాప సభను పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులుగా, పశ్చిమబెంగాల్ కు 11 సంవత్సరాలుగా సీఎంగా సేవలందించారని తెలిపారు. ఆయన పరిపాలన కాలంలో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి బీజాలు వేశారని తెలిపారు. మరణించేంత వరకు సోషలిజం స్థాపనకోసం, మార్క్సిజం సిద్ధాంతానికి కట్టుబడి పనిచేశారన్నారు. నిరాడంబర జీవితం గడిపారని, ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.మంజుల, ఆత్రం కిష్టన్న, సీఐటీయూ నాయకులు ముకినేపల్లి గంగన్న, అగ్గిమల్ల స్వామి, దర్శనాల నగేష్, పండుగ పొచ్చన్న, పవార్ జితేందర్, ఆర్.సురేందర్ పాల్గొన్నారు.

తాండూర్ : పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సీపీఐ(ఎం) నాయకులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ద్యాగం రాజారాం మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య పార్టీకి, బెంగాల్ రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారని తెలిపారు. 5 దశాబ్దాల పాటు ఆయన ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సంతాపం కార్యక్రమంలో వేల్పుల శంకర్, రాజేశం, శివ పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం నిరంతరం కొనసాగించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్వచ్ఛదనం-పచ్చదనం నిరంతరంగా కొనసాగించాలని జిల్లా పరిశీలకులు గుగులోత్ రవినాయక్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం ముగింపు కార్యక్రమాన్ని వార్డు నంబర్ 49పరిధిలోని లైబ్రరీలో నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హజరై లైబ్రరీలో మొక్కలు నాటారు. అనంతరం వివిధ పోటీల్లో రాణించిన పాఠశాలల విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం పేరుతో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం, స్వచ్ఛత పెంచేలా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఐదు రోజుల పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేశారన్నారు. ఇది కేవలం ఐదు రోజులకే పరిమితం కాకుండా నిత్యం చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, శిక్షణ కలెక్టర్ అబిగ్యాన్ మాలవియ, డీఆర్డీఓ సాయన్న, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖమర్‌అహ్మద్, వార్డు కౌన్సిలర్ వెనగంటి ప్రకాష్ పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు స్వీకరించిన ఎం.మనోహర్‌రావును టీఎన్జీఓ యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిసి పరిచయం చేసుకున్నారు. ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా సాధారణ బదిలీలో భాగంగా ఆదిలాబాద్ మార్వాడి పంచాయతీ భవన్, ధర్మశాల నుంచి అడెల్లి పోచమ్మ దేవాలయానికి బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్



ఎ.రాజేష్‌ను టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులు కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ అధ్యక్షులు సంద అశోక్, కార్యదర్శి ఎడ్ల నవీన్ కుమార్, సీహెచ్.గంగాధర్, కొమ్రేవార్ అరుణ్, సాయి, చిల్లప్ప చంద్రశేఖర్, విక్రాంత్, నరేష్ కృష్ణరెడ్డి, నయీం పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటించాలి

నవతెలంగాణ-తలమడుగు

ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ శేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామపంచాయతీలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు వసతిగృహాలలో శుక్రవారం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మురుగు కాలువల పరిశుభ్రత బ్లీచింగ్ పౌడర్, నీటి నిల్వ మొక్కలు నాటడం అనే కార్యక్రమాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ సుధీర్‌రెడ్డి, వైద్యాధికారి నరేష్, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఆదివాసీ హక్కులకు ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్
- పార్టీ ఆధ్వర్యంలో కుమురం భీంకు నివాళ్లు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ స్ఫూర్తితో ఆదివాసీ హక్కులకై ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా పట్టణంలో కలెక్టర్‌చౌక్‌లోని కుమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆదివాసుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఆదివాసుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన మహనీయుడు కుమురంభీం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల చట్టాలను, హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు. 2022 సంవత్సరంలో అటవీ సంరక్షణ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసులకు అడవి మీద హక్కులు లేకుండా చేసి, అడవి సంరక్షకులైన ఆదివాసులను అడవుల నుంచి వెళ్లగొట్టి అడవులన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే విధంగా చట్టం చేసిందని అన్నారు. ఈ చట్టం వలన ఆదివాసులు మనుగడనే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. 40శాతం ఉన్న ఆదివాసీ గ్రామాలను ఏజెన్సీ గ్రామాలుగా గుర్తించి, వాటి అభివృద్ధికి నిధులు కేటాయించాలని చట్టం ఉన్నప్పటికీ ఈ జిల్లాలో అలాంటి గ్రామాలను గుర్తించకపోవడం శోచనీయమని అన్నారు. పోడు సాగుదారుల పైన అటవీశాఖ అధికారులు జులుం ప్రదర్శిస్తూ వేసిన పంటలను కూడా ధ్వంసం చేస్తూ, ఆదివాసుల పైన అక్రమ కేసులు పెట్టి ట్రాక్టర్లను సీజ్ చేసినా స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వారికి ఆదివాసుల పైన ఎలాంటి మమకారం ఉందో అర్థమవుతుందని అన్నారు. చట్టం ప్రకారం అర్హత కలిగి ఉన్న సాగుదారులకు కూడా హక్కు పత్రాలు ఇవ్వకపోగా అటవీశాఖ అధికారులు వారిని వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆదివాసీ గూడాలలో రోడ్డు మురుగునీటి కాలువలు కరెంటు లేక కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఆదివాసులకు సరైన విద్యావైద్యం ఈ ప్రభుత్వాలు అందించకపోగా వారిలోని మూఢనమ్మకాలను పెంపొందిస్తున్నాయని అన్నారు. ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం అంటే ఒక పండుగ లాగా జరపడం కాదు అది ఒక హక్కుల దినంగా గుర్తించాలని అన్నారు. ఆదివాసీ చట్టాలు అమలు కోసం సమస్యలు పరిష్కారం కోసం అధికారులు ఈ ప్రభుత్వాలు పనిచేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్యమం చేయాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అన్నమొల్ల కిరణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, గంగన్న, ఆర్.సురేందర్, ఆర్.మంజుల, ఆత్రం కిష్టన్న, జిల్లా నాయకులు పి.పొచ్చన్న, దర్శనాల నగేష్, పవార్ జితేందర్ పాల్గొన్నారు.

సారంగాపూర్ : మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని కుమురంభీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణ చేపట్టి నాయక్ పోడ్‌లకు ప్రభుత్వ పథకాల్లో ప్రత్యేక నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ బొల్లోజి నర్సయ్య నాయకులు రాజ్ మహమ్మద్, జగదీష్, రాజన్న, చంద్రప్రకాష్, నర్సారెడ్డి, నారాయణ రెడ్డి, వీరయ్య పోతన్న లక్ష్మన్, డి.నర్సయ్య, భోజాగౌడ్, నాయక్ పోడ్ సంఘం సభ్యులు బోజన్న, గంగన్న, మల్లేష్ భూమన్న, రాజేశ్వర్ పాల్గొన్నారు.



ఉట్నూర్

ఉట్నూర్ : కుమురంభీం అడుగుజాడల్లో నడవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తాతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కుమురంభీం విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో పనులతో పాటు చదువు కూడా అంతే ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలకు పాఠశాలకు పంపి పైచదువును చదివించాలని కోరారు. అనంతరం ప్రతి ఒక్కరికి ఆదివాసీ గిరిజన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజనుల హక్కులను కాపాడాలనీ గిరిజన లంబాడీల ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ జాదవ్ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని లింగోజితండ ఎక్స్ రోడ్డు గ్రామంలో అంతర్జాతీయ గిరిజన ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఠాను నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లంబాడా జేఏసీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్, మాజీ సర్పంచ్ జాదవ్ హరినాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లైవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాదవ్ వసంత రావు, లైవ్ ఖానాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు జాదవ్ రవికిరణ్, లైవ్ ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి చవాన్ సేవాదాస్, ఆసిఫాబాద్ ఇన్‌చార్జి బానోత్ రవీందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్ : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని చింతల సాంగ్వి గ్రామంలో ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని కుమురంభీం విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించి డోలు వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించి, దేవి దేవతలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటేల్ భీంరావు, జగదీష్, జయవంత్‌రావు, హనుమంతు, తుకారాం, ఆదివాసీ యూత్ అధ్యక్షుడు సుభాష్, మహిళలు యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్

నేరడిగొండ : మండల కేంద్రంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీ భవన్ వద్ద కుమురంభీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే ఆదివాసీలు కొండలలో అడవులలో జీవనం కొనసాగిస్తారు. ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు జీవనశైలి అటవీ సంపదలు అలాగే పోడు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తారు. ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా మండలంలోని 34 ఆదివాసి గూడాలలో జెండా ఆవిష్కరించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కంపూడి రాయి సెంటర్ సార్మేడి, ఆత్రం సోనేరావు, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు తొడసం శంకర్, పీవీటీజీ సంఘం అధ్యక్షులు కొమరంజంగు, నాయికపోడ్, సంఘ మండల అధ్యక్షులు పెరుమండ్ల గంగాధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో...

ఠాను నాయక్ అడుగుజాడలో నడవాలని గిరిజన లంబాడీల ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. శుక్రవారం నేరడిగొండ మండలంలోని సవర్గాం గ్రామంలో అంతర్జాతీయ గిరిజన ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఠాను నాయక్ చిత్రపటాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగుతున్న సమయంలో లంబాడీల పాత్ర విరోచితమేనని అన్నారు. రాజకారుల, పోలీసులు లంబాడి తండలపై దాడులు జరుపుతున్న సమయంలో ముందుడి పోరాడిన యోధుడు ఠాను నాయక్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో లైవ్ బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కృష్ణా నాయక్ లైవ్ మండల ఇన్‌చార్జ్ సునిల్, లైవ్ నాయకులు సుధాకర్, మనోజ్ నాయక్, భిక్కు, డాప్య మధుకర్, బదియా, అరవింద్, సతీష్, మహేష్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



నేరడిగొండ

ఇంద్రవెల్లి : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం డోలు వాయిద్యాల మధ్య ఆదివాసుల, హక్కుల కోసం పోరాడి అమరులైన వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల లర్పించారు. అనంతరం ఆదివాసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు మాట్లాడారు. కొండల్లో కోనల్లో నివసించే ఆదివాసుల కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు తెచ్చిన అవి వారి దరికి చేరడం లేవనీ విమర్శించారు. ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు కుడ్మెత భీమ్ రావ్, మడావి కృష్ణ, కినక అశోక్, శ్రీకాంత్, లాల్‌షావ్, ఉదయ్ పాల్గొన్నారు.

జైనథ్ : మండలంలోని ఆకోలి గ్రామంలో శుక్రవారం మండల ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పోరాటయోధుడు కుమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు పి.గంగాప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసీ జీవనభృతి మెరుగుపడటానికి ప్రభుత్వం తోడ్పాటునందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడం రాకేష్, శ్రీనివాస్ గేడం, అభిమన్ ధ్రువ, సిడం అశోక్, సత్రుగ సిడం పాల్గొన్నారు.

నార్నూర్ : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆదివాసులు గ్రామాల్లో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పాటు మాన్కాపూర్, బేతల్ గూడ, జామడ, పూసిగూడ, గుంజాల, బలాన్‌పూర్, మరపగూడ నాగల్‌కొండ తదితర ఆదివాసీ గ్రామాల్లో జల్ జంగల్ జమీన్ కోసం అసువులు బాసిన కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో నృత్యం చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు మెస్రం రూపదేవ్ పటేల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, తుడుందెబ్బ మండల కార్యదర్శి మడావి ఆనంద్‌రావ్, నాయకులు ఆత్రం గోవింద్ రావ్, తొడసం అంబాజీరావ్ పటేల్, మెస్రం మోతీరాం, బాదిరావ్, పవన్ కుమార్, రూపదేవ్, ఆత్రం రమేష్, నాగోరావ్, దేవ్‌రావ్, కొట్నాక్ నానాజీ, కుమురం శ్యాంరావ్, మెస్రం సొంజీ, బొజ్జు పటేల్, సెకు ఉన్నారు.

పెంబి : మండల కేంద్రంతో పాటు అన్ని ఆదివాసీ గూడాల్లో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివాసులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఆదివాసీ మండలాధ్యక్షులు భీంరావు జెండాను ఏగరావేశారు. ఆదివాసులు అన్ని రంగాలలో ముందుండాలని ఎంపీడీఓ రమాకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మండల అధ్యక్షులు టెకం భీంరావ్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సల్ల స్వప్నిల్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షులు వెంకటేష్, తులాల శంకర్, పార్వతాల లక్ష్మీనారాయణ, మంచికంటి లక్ష్మణ్, ఆదివాసీ నాయకులు మాడవి సుంగు పటేల్, సహదేవ్, గోరి పెద్దయ్య, సుంచు ఎల్లయ్య, లక్ష్మణ్, వెడ్మ శేఖర్, కుడిమేత మధు, రమేష్, గంగాధర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సిరికొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని కోసు పటేల్ గూడ, పోచంపల్లి తదితర గ్రామాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని కుమురం భీం చౌక్‌లోని కుమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు రఘురాం, అమృత్‌రావ్, భారిక్ రావ్, జంగు పాల్గొన్నారు.



జైనథ్



ఇంద్రవెల్లి



నార్నూర్



పెంబి

నాగోబాకు పోటెత్తిన భక్త జనం

- మినీ జాతరగా కేస్లాపూర్ నాగోబా ఆలయం
- దారులన్నీ నాగోబా వైపే



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయానికి నాగుల పంచమి పండుగ సందర్భంగా భక్తులతో పోటెత్తింది. ప్రతియేటా జిల్లా నలుమూలల నుంచి భక్తుల సంఖ్య పెరగడంతో రెండో మినీ జాతరగా పిలువబడుతోంది. నాగోబా ఆవరణలో రంగుల రాట్నం, పిల్లలకు అవసరమగు వివిధ ఆట వస్తువులతో పాటు దుకాణాలు హోటళ్లు వెలిశాయి. నాగోబా యూత్, పోలీసుల ఆధ్వర్యంలో వాలీ బాల్ పోటీలను ఏర్పాటు చేశారు. ఉదయం అంతంత మాత్రంగా ఉన్న భక్తుల తాకిడి మధ్యాహ్నం నుంచి ఇసుక వేస్తే రాలనంత జనంతో కిక్కిరిసిపోయింది. దీంతో ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వైపు వెళ్లే దారిలో ఆటోలు, ద్విచక్ర వాహనాలతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కేస్లాపూర్‌కు వచ్చిన ప్రతి ఒక్కరూ నాగోబా దర్శనానికి గంటల తరబడి క్యూలో బారులు తీరారు. ఇంద్రవెల్లి ఎస్సై దుబ్బాక సునీల్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

నేరడిగొండ : మండల కేంద్రంలోని శుక్రవారం నాగుల పంచమి పండుగ సందర్భంగా గ్రామస్తులు ఉదయాన్నే పిల్లాపాపలతో కలిసి భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోసి పుట్టపై పూలు అలంకరించి ఎంతో భక్తితో పూజలు చేశారు.

సారంగాపూర్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన అడెల్లి మహా పోచమ్మ ఆలయాన్ని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నూతన ఆలయ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు బొల్లోజి నర్సయ్య, కిసాన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అట్లా పోతారెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు విలాస్‌రావు, ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట రమణారెడ్డి, నాయకులు రాజ్ మహమ్మద్, మాధవరావు, లఖ్య నాయక్, సత్య పాల్‌రెడ్డి, రొడ్డ మారుతీ, నారాయణరెడ్డి, జగదీశ్వర్, భోజగౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, సాయికృష్ణ గౌడ్, దన్‌సింగ్, పోతన్న, సాకొపెల్లి సురేందర్ పాల్గొన్నరు.

నార్నూర్ : మండలంలోని గిరిజన గ్రామాల్లో ప్రజలు శుక్రవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మహాగావ్, జామడ, చోర్గావ్ తదితర గ్రామాల్లో శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పుట్టలో పాలుపోసి నైవేద్యం అర్పించారు. తండాల్లో మహిళలు యువతులు సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం పాటలు పాడి ఉయల ఊగారు. అదేవిధంగా మండలంలోని చోర్గావ్ గ్రామంలో ఉన్న పుణ్యక్షేత్రం శివాలయ మందిరంలో నాగుల పంచమి సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ జనార్దన్ రాథోడ్ దంపతులతో కలిసి శివాలయ పీఠాధిపతి జాధవ్ శ్రీరాం మాహారాజ్ ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రమేష్ నాయక్, లాట్య నర్సోడ్, లాట్య అర్జున్, టాక్లా శిర్ సింగ్, జాదవ్ సచిన్, జామడ ఆశ్రమ పాఠశాల సిబ్బంది విశ్వనాథ్, హరిచంద్, విద్యార్థులు ఉన్నారు.

ఉట్నూర్ : నాగుల పంచమి సందర్భంగా శుక్రవారం మండలంలోని హార్కాపూర్ సమీపంలో ఉన్న నాగేశ్వర ఆలయం వద్ద ఉదయాన్నే భక్తుల రద్దీతో సందడిగా మారింది. భక్తులు ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఎదురుగా ఉన్న పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా పోలీసులు ఏర్పాట్లు చేశారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గ్రామస్థాయిలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, గ్రామాలను పరిశుభ్రతతో పాటు, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు స్వచ్ఛదనం పచ్చదనం జిల్లా ప్రత్యేక అధికారి జి.రవి సూచించారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం ప్రత్యేక అధికారి జి.రవి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. దీనికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జి.రవి మాట్లాడుతూ గ్రామంలో, మున్సిపాలిటీలలో చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో సానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, అంతర్గత రోడ్ల అభివృద్ధి గ్రామాలలో ప్రతి ఇంటికి స్వచ్ఛతతో పాటు పచ్చదనం కూడా ఉండే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు వహించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ పరిధిలలో ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది నిత్యం గమనిస్తూ ఉండాలని, ప్రజల ఆరోగ్య సర్వే నివేదిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో పక్కాగా నిర్వహించేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని ప్రత్యేక అధికారులను నియమించి, క్షేత్రస్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అనంతరం అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వీయ, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, సంబంధిత అధికారులు సీఈఓ, డీఆర్డీఓ, ఇరిగేషన్, డీఎంహెచ్ఓ, డీపీఓ పాల్గొన్నారు.

తపాల బీమాతో కుటుంబాలకు ధీమా



నవతెలంగాణ-లోకేశ్వరం

తపాల శాఖలోని వివిధ పొదుపు పథకాలు బీమా పథకాల గురించి ప్రజలకి అవగాహన కల్పించడానికి తపాలా శాఖ డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని కన్కపూర్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో భైంసా సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ దిలీప్ కుమార్ పాల్గొని, తపాల శాఖలోని బ్యాంకింగ్ ఇన్సూరెన్స్, పార్సిల్ బుకింగ్ సేవల గురించి వివరించారు. ముఖ్యంగా పోస్ట్ ఆఫీస్‌లోని వివిధ పొదుపు ఖాతాల కూడా ఇతర అన్ని బ్యాంకుల మాదిరి అందించే ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు అందిస్తుంది. బ్యాంకులో పొదుపు ఖాతాలపై అందించే వడ్డీ కన్నా అత్యధికంగా 4శాతం వడ్డీ అందిస్తుందని తెలిపారు. అలాగే ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి ఖాతా, అబ్బాయిల కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఖాతా గ్రామీణ ప్రాంతంలోని అందరికీ భద్రత కల్పించడానికి తీసుకువచ్చిన గ్రామీణ తపాల బీమా, కనీసం డిగ్రీలతో అతి తక్కువ ప్రీమియంతో అత్యధిక బోనస్ అందించే పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సాలయి నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి జీవికి మొక్కలే జీవనాధారం



నవతెలంగాణ-నార్నూర్

మనిషితో పాటు ప్రతి జీవికి మొక్కలే జీవనాధారమని ఆర్డీఓ జీలేశ్వర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గాదిగూడ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో, ఆశ్రమ పాఠశాలలో ఆయా శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటి వాటిని రక్షించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వారి వెంట ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విజయనందం, ఎంపీఓ సాయి ప్రసాద్, ఏపీఓ నితిన్, టీఏ సంజీవ్ కుమార్ ఉన్నారు.

సిరికొండ : ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని ఇన్‌చార్జీ తహసీల్దార్ ఉపేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వాయిపేట్, ఫకీర్ నాయక్ తండ, కుంటగూడ గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన కల్పించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాకు నిధులు కేటాయించని ప్రభుత్వాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వెనుకబడిన ఆదిలాబాద్ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యాదవ సంఘ భవనంలో పార్టీ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర స్థాయిలో ఈనెల 22 నుంచి 24వ తేది వరకు నిర్వహించే కౌన్సిల్ సమావేశాలు, పార్టీ పటిష్టతపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిలాబాద్‌పై నిర్లక్ష్యం చేస్తూ, అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్ ఆరోపించారు. పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కలవేణి శంకర్, ప్రభాకర్‌రెడ్డి, నళినిరెడ్డి, అరుణ్ కుమార్, కుంటాల రాములు, దేవేందర్, భాస్కర్, కేశవ్ పాల్గొన్నారు.

పెద్ద పులి జాడ కోసం అటవీ అధికారుల అన్వేషణ

నవతెలంగాణ-కెరమెరి



మండలంలోని పలు గ్రామాల పరిధిలో పెద్ద పులి సంచరిస్తుందన్న సమాచారం మేరకు శుక్రవారం అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎఫ్ఆర్ఓ మజారోద్దీన్ సిబ్బందితో కలిసి కరంజి వాడ జన్కాపూర్, కోట, పరం దొలి, బోరి లాల్ గూడ, లక్మాపూర్, అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. అడుగడుగునా పెద్ద పులి పాద ముద్రలు పరిశీలించారు. ఎలాంటి ఆనవాళ్ల లభించలేదు. పెద్ద పులి సంచరిస్తుందన్న ప్రచారంలో ఎఫ్ఆర్ఓ మహారుద్దీన్‌ను వివరణ కోరగా దినమంతా పలు గ్రామాల్లో అన్వేషణ చేపట్టినట్లు తెలిపారు. సాయంత్రం 6 వరకు ఎలాంటి ఆధారాలు, ఆనవాళ్ల లభించలేదన్నారు. తమ సిబ్బందితో పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు తారసపడిన వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

హోమియోపతి వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వండి

నవతెలంగాణ-సిర్పూర్(టి)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిరియా ట్రిక్స్ శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సందీప్ తెలిపారు. ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో జిరియాటిక్స్ క్యాంపులో 60 మంది వివిధ వ్యాధులకు సంబంధించిన వారిని పరీక్షించినట్లు దీనిలో ఎక్కువమంది సాధారణ ఆరోగ్యానికి సంబంధించిన రక్తపోటు, మధుమేహం, మోకాల నొప్పులతోపాటు కంటి, శ్వాసకోశ, జ్ఞానేంద్రియ, వినికిడి సంబంధిత మూత్ర సంబంధిత జబ్బులకు సంబంధించిన వారికి పరీక్షలు నిర్వహి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నాగరాజు, ఫార్మసిస్ట్ అశోక్, ఎస్ఎన్ఓ శ్రీనివాస్, గాజా హుస్సేన్, బక్కయ్య పాల్గొన్నారు.

లక్ష్యం కోసం కృషి చేస్తే విజయం సాధ్యం

- ఆసిఫాబాద్ ఎస్పీ డివి శ్రీనివాసరావు
- ఆరు ఉద్యోగాలు సాధించిన నిఖితకు సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



లక్ష్యం కోసం నిరంతరం కృషి పట్టుదలతో కష్టపడితే విజయం సాధ్యమవుతుందని ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సర్దార్ సింగ్ కూతురు నిఖిత ఒకేసారి గురుకుల టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్, టీజీపీఎస్సీ నిర్వహించిన జూనియర్ కాలేజ్ లెక్చరర్, గ్రూప్-4 పరీక్షలలో ఉద్యోగం సంపాదించగా ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే సంవత్సరంలో 6 ఉద్యోగాలు సాధించడం అనే విషయం చిన్నది కాదన్నారు. కృషి పట్టుదలతో లక్ష్యం వైపు సాగాలనడానికి అమ్మాయి నిదర్శనమని తెలిపారు. నిరంతరం కష్టపడుతూ పైకి ఎదిగే వారికి తాము ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. నిఖిత యువతకు ఆదర్శప్రాయంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య, సర్దార్ సింగ్, ఆయన భార్య సంధ్య కుమారుడు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని జిల్లెడ గ్రామానికి చెందిన దుర్గం సుదాకర్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కు మంజూరు కాగా ఎమ్మెల్యే హరీష్‌బాబు ఆదేశాల మేరకు లబ్దిదారునికి బీజేపీ మండలాధ్యక్షుడు జునుగరి మధూకర్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా మండలాధ్యక్షుడు పాలె సంతోష్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బండి ప్రభాకర్, నాయకులు హరీష్, పురుషోత్తం, లాలయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కౌటాల

గుండాయిపేట్, రవీంద్రనగర్‌లలో మరమ్మత్తులు మెయింటినెన్స్ పనులు చేపడుతున్న నేపథ్యంలో శనివారం ఉదయం 10 గంటల నుండి ఉదయం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. మండలంలోని గుండాయిపేట, గుడ్లబోరి, తాటిపల్లి తుమ్మిహెట్టి, వీర్దండి గ్రామాల్లో, చింతలమనేపల్లి మండలంలోని రవీంద్రనగర్ గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు గణపురం వెంకటేష్ తండ్రి జనార్ధన్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఎమ్మెల్యే హరీష్ బాబు వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. అలాగే ఎల్లూరు గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు డోకే బాపూజీ తమ్ముడు నరేష్ ఇటీవల మృతి చెందడంతో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మధుకర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, బీజేవైఎం అధ్యక్షుడు సంతోష్, గణపురం నాగేష్, బండి ప్రభాకర్, పురుషోత్తం, హరీష్, అంకులు, వైకుంఠం, కాంతారావు, భీమయ్య పాల్గొన్నారు.

తపాల శాఖ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-తిర్యాణి

తపాల శాఖ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కాగజ్‌నగర్ సబ్ డివివిజనల్ ఇన్స్‌పెక్టర్ సిరికొండ సతీష్ అన్నారు. గురువారం మండలంలోని ఉల్లిపిట్ట గ్రామంలో పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసు ద్వారా పలు రకాల చిన్న మొత్తాల పొదుపు పథకాలు ఎస్‌బీ, ఆర్‌బీ, టీడీ, ఎస్ఎస్ఏ, పీపీఎఫ్, కేవీపీ, ఎన్ఎస్‌సీ, ఎంఎస్ఎస్‌సీ, ఎస్‌సీఎస్ఎస్, గ్రామీణ తపాలా జీవిత బీమా(ఆర్‌పీఎల్ఐ), గ్రూప్ యాక్సిడెంట్ గ్యాగ్ వంటి పాలసీలు అతి తక్కువ ప్రీమియంకే అందజేస్తుందని తెలిపారు. జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవ్వరికీ తెలియదని, ప్రమాదవశాత్తు ఇంటి పెద్దలు దూరమైతే కుటుంబం సమస్యల సుడిగుండంలో చిక్కుకుంటుందని, ప్రతి ఒక్కరు ప్రమాద బీమా చేసుకోవాలని తెలియజేశారు. పోస్టాఫీస్ కార్యాలయంలో రూ.755 చెల్లిస్తే నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్ కలిపి తపాలాశాఖ అందిస్తున్న బీమాలో ఏడాదికి రూ.755 చెల్లించి చేరవచ్చాన్నారు. ప్రమాదంలో మృతి చెందితే నామినీకి రూ.15 లక్షల బీమా అందుతుందన్నారు. శాశ్వత వైకల్యంతో పాటు పాక్షిక వైకల్యం ఏర్పడిన రూ.15 లక్షల బీమా అందుతుందన్నారు. ప్రమాదంలో వైద్య ఖర్చులు రూ.లక్ష అందజేస్తారని, ఆస్పత్రిలో సాదారణ వైద్యంకు రూ.వెయ్యి, ఐసీయూలో ఉంటే రూ.రెండు వేలు అందిస్తారన్నారు. ఒకవేళ చేయి, కాలు ఏదైనా విరిగిపోతే రూ.25 వేలు ఇస్తారని, పాలసీ దారు చనిపోతే పిల్లల విద్యా ప్రయోజనాలకు రూ.లక్ష ఇస్తారని, పిల్లల పెళ్లికి రూ.లక్ష అందజేస్తారన్నారు. టాటా ఏఐజీతో కలిపి తపాలా శాఖ అందిస్తున్న బీమాలో రూ.రూ.520 చెల్లించాలని, ప్రమాదంలో మృతి చెందితే నామినీకి రూ.10 లక్షల బీమా చెల్లిస్తుందన్నారు. శాశ్వత వైకల్యంతో పాటు పాక్షిక వైకల్యం ఏర్పడిన రూ.10 లక్షలు, ఆస్పత్రిలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.లక్ష, పాలసీదారు చనిపోతే పిల్లల చదువుకు రూ.లక్ష అందిస్తుందన్నారు. వివిధ రకాల పథకాలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిర్రకుంట పోస్టు మాస్టర్ గణేష్, బ్రాంచ్ పోస్టు మాస్టర్ గులాబ్‌రావు, మెయిల్ ఓవర్సీర్ గణేష్, తపాలా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

21న మధ్యాహ్న భోజన కార్మికుల

ధర్నా జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు వెలిశాల కృష్ణమాచారి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి విస్మరించిందని నిరసిస్తూ ఈ నెం 21 చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు వెలిశాల కృష్ణమాచారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ సంస్థకు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, పెండింగ్ వేతనాలు, బిల్లులు, చెల్లించి ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. అన్ని మండల కేంద్రాలలోని విద్యాశాఖ కార్యాలయాల్లో కార్మికుల అనేక సమస్యలపైన ఆగస్టు 13,న ధర్నాలు నిర్వహించి విజయవంతం చేయాలని అదేవిదంగా ఆగస్టు 21న హైదారాబాద్‌లో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు రాష్ట్ర నలుమూలల నుంచి మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కమిటి నాయకులు దుర్గం లక్ష్మీ, గాజిరెడ్డి బుజ్జీ, గాజిరెడ్డి నాగుబాయి, గాజిరెడ్డి సంధ్యా పాల్గొన్నారు.

ఘనంగా నాగుల పంచమి





నవతెలంగాణ-ఆసిఫాబాద్

నాగుల పంచమి వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని నాగ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి తన భర్త సోనేరావుతో కలిసి రాగ వారితో పూజారి శిరీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగుల పంచమి ప్రతి ఇంట్లో కాంతులు విరజిమ్ముతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. జిల్లావ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున పుట్టల దగ్గరికి వెళ్లి పాలు పోసి నైవేద్యాలు పెట్టి తమ కోరికలను నివేదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండలకేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. నాగుల పంచమి సందర్భంగా పుట్టలలో పాలు పోసి పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఎలుకపెల్లి గ్రామంలో మాజీ జెడ్పీటీసీ సముద్రాల సరిత-రాజన్న పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వాంకిడి : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు నాగుల పంచమి సందర్భంగా ఉదయం నుండే పుట్టలో పాలు పోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అందరూ సుఖసంతోషాలతో ఉండాలంటూ ప్రత్యేక పూజలు చేశారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని డిప్యూటీ రేంజ్ అధికారి జమీల్ హైమద్, ఎస్ఐ కొమురయ్య అన్నారు. మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల ఆవరణలో శుక్రవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు మానవాళికి ఎంతో ఉపయోగపడుతాయని, మొక్కలు పర్యావరణాన్ని కాపాడుతాయన్నారు. మండలంలోని పోతుపెల్లి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి రాకేష్ ఆధ్వర్యంలో వనమహోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి కవిత, ఫారెస్టు సెక్షన్ అధికారులు ఆత్మ జగన్మోహన్, మాజీ సర్పంచ్ దాసరి చంద్రమౌళి, ఫారెస్టు బీట్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాంకిడి : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఎం చంద్రయ్య మాట్లాడుతూ మానవ మనుగడకు జీవనాధారమైన మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించడం మనందరి బాధ్యతన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సురేందర్ కుమార్, సతీష్, శ్రీధర్, కిరణ్‌కుమార్, భిక్షపతి, ఏఎస్ఎం రుక్మిణీ, బిల్ కలెక్టర్ గోవింద్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కెరమెరి : స్వచ్ఛదనం-పచ్చదనం 5వ రోజు కార్యక్రమంలో భాగంగా అధికారులు శుక్రవారం మండలంలోని కొఠారి, దనోర, కల్లెగాం, పార్ధ గ్రామాల్లో పర్యటించారు. కల్లె గ్రామ ప్రభుత్వ పాఠశాలలోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు. గ్రామంలో పైప్ లైన్ లీకేజీ సమస్య ఉండగా సంబంధిత ఏఈకి సమస్యను వివరించారు. నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఆయాగ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటేల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అంజత్ పాషా, తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, పంచాయతీ కార్యదర్శి పుర్క అంబరావు, సతీష్ రావు, సోమయ్య పాల్గొన్నారు.

పెద్దపులి పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కెరమెరి

పెద్దపులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండలని ఎస్ఐ గుంపుల విజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని అనార్‌పల్లి, కరంజివాడ, బోరిలాల్‌గూడ, లక్మాపూర్, కోట, పరందోలి, జనకాపూర్ గ్రామాలలో పెద్దపులి సంచరిస్తున్నట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో అనార్‌పల్లిలో డప్పు చాటింపు చేశారు. అటవీ ప్రాంతంలోకి, పంట పొలాలకు ఒంటరిగా వెళ్లకుండా గుంపులుగా వెళ్ళాలని తెలిపారు.పెద్ద పులి సంచరిస్తున్న ఆనవాళ్ల వివరాలు తెలిసిన వెంటనే 8712670530, 8074080814 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

అంబరాన్నంటిన ఆదివాసుల సంబరాలు

- జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ
- ఘనంగా 30వ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం





నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆదివాసి భవన్‌లో రాంజీ గోండు పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన 30వ ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. జిల్లాలోని అన్ని మండలాల నుంచి జిల్లా కేంద్రానికి ఆదివాసులు పెద్ద ఎత్తున తరలిరాగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి విజయవంతం చేశారు. డోలు, డప్పు, వాయిద్యాలు ఆదివాసీ నృత్యాలతో ర్యాలీగా బయలుదేరిన ఆదివాసీలు కొమరం భీమ్ చౌక్ వద్ద జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ డీవి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, డీటీడీఓ రమాదేవి, డీపీఆర్ఓ సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, డీఎస్పీ సదయ్య, ఆదివాసీ సంఘాల జాతీయ నాయకుడు అర్జులతో కలిసి కుమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆదివాసి భవన్ వద్ద జండాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆదివాసీ జాతులలో వారి హక్కుల కోసం పోరాడిన వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి త్యాగాలకు గుర్తుగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలి

ఆదివాసుల సంస్కృతి ఎంతో గొప్పదని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివాసులు ప్రకృతికి దగ్గరగా ఉన్నందున మిగతా వారితో పోలిస్తే వారి జీవితకాలం కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. ఇది దేవుడు వారికి ఇచ్చిన వరమని కొనియాడారు. ఇదే సందర్భంలో విద్యారంగంలో వారు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని ఆదివాసి ప్రాంతాల్లో విద్య, వైద్య, రవాణా రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. విద్యాభివృద్ధికి అమ్మ ఆదర్శ పాఠశాల పథకాన్ని ఉపయోగిస్తున్నట్లు, వైద్య అభివృద్ధి కూడా ప్రత్యేక పథకాల అమలు చేస్తున్నామన్నారు. రవాణా అభివృద్ధికి కావలసిన అటవీ అనుమతుల కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు. ఆదివాసీ యువత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. సాధారణ విద్యతో పాటు ఐఐటీ లాంటి వాటిపై కూడా దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెరమెరి మాజీ జడ్పీటీసీ ద్రుపదాబాయి, రెబ్బెన మాజీ ఎంపీపీ సౌందర్య, వివిధ సంఘాల నాయకులు బుర్సపోచయ్య, రేగుంట కేశవ్ పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండల కేంద్రంలో ఆదివాసీ కొలవార్ సేవ సంఘం మండల అధ్యక్షుడు బూర్రి నీలయ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కుమురంభీం విగ్రహం నుంచి బస్టాండ్ వరకు సంప్రదాయ వాయిధ్యాలతో నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి, ఆదివాసుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో హోరెత్తించారు. మండల కేంద్రంలోనీ కుమురంభీం, అంబేద్కర్, చత్రపతి శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా జెండాను ఎగరవేశారు. పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తూ, ఏఎస్ఐ యాదవ్ కొమురం భీం చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల ప్రసాద్, రాజయ్య, కొలవార్ సేవ సంఘ నాయకులు గాల్లె శంకర, ఫణిందర్, ఆదివాసి మహిళలు, యువకులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండలంలోని మురళిగూడ గ్రామపంచాయతీలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ ముద్దుబిడ్డ కుమురంభీం విగ్రహాన్ని పెంచికలపేట ఎస్సై కొమురయ్య, ఆదివాసీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ఆదివాసీ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తలండి మధుకర్, ఆలం సకారం, సిడం అశోక్, భుజంగరావు, గురుదాస్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

తిర్యాణి : మండలంలోని రొంపల్లి గ్రామ పంచాయతీలో గల మోకాసిగూడలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసులు జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పంద్రం దౌలత్ రావు, సిడాం కృష్ణారావు, జై నేని శంకర్, రొడ్డ భీమయ్య, గేడం లింగు, సిడాం గోపాల్, బాపు, సోను, ధస్వంత్ రావు పాల్గొన్నారు.

కౌటాల : ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు శుక్రవారం అట్ట హసంగా నిర్వహించారు. ఆదివాసీ గిరిజనులు పెద్ద సంఖ్యలో ర్యాలీలు నిర్వహించారు. సంప్రదాయ వాయిద్యాలతో ఉత్సహంగా పాల్గొన్నారు. ఆదివాసీ గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ఐక్యంగా ఉండాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మండలంలో ర్యాలీ నిర్వహించారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య, మన్నెవార్ కొలవార్ సేవ సంఘం బాధ్యులు మెర్పల్లి బ్రహ్మయ్య, సదాశివ పాల్గొన్నారు.

దహెగాం : మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు దిగిడే బక్కన్న జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

వాంకిడి : మండల కేంద్రంలో సవాతి క్రాస్ రోడ్డు వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో భాగంగా కుమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసులందరూ ఐక్యంగా ఉండాలని, ప్రభుత్వం ఆదివాసులను అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐటీడీఏ డైరెక్టర్ సిడాం భీంరావు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
4
శనివారం | ఆగస్టు 10, 2024 | www.navatelangana.com

సీపీఐ మండల కార్యదర్శిగా దాగం మల్లేష్ ఎన్నిక

నవతెలంగాణ-కాసిపేట



సీపీఐ మండల కార్యదర్శిగా దాగం మల్లేష్ ఎన్నికయ్యారు. మండల నిర్మాణ కౌన్సిల్ మహాసభ మండల కేంద్రంలోని తాపీ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. నిర్మాణ కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కౌన్సిల్‌లో 21 మంది సభ్యులు, 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కార్యక్రమానికి హాజరై కమిటీని ప్రకటించారు. కాసిపేట సీపీఐ మండల కార్యదర్శిగా దాగం మల్లేష్, సహాయ కార్యదర్శిగా గట్టు సర్వేశం, జాడిపోశం కోశాధికారిగా పులి శంకర్‌ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మాలల సామాజిక దీక్షలో పాల్గొన్న జిల్లా నాయకులు

నవతెలంగాణ-నస్పూర్



ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా డిల్లీలో జరిగే మాలల సామాజిక దీక్షలో మంచిర్యాల జిల్లా నుండి జాతీయ మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆపేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని, నిరాహార దీక్షలు కూడా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గజ్జెల్లీ లక్ష్మణ్, జై భీమ్ సైనిక్ దళ్ అధ్యక్షులు అసాది పురుషోత్తం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్తెపు శంకరయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, పలిగిరి కనకరాజు, నియోజకవర్గం అధ్యక్షులు గరిసే రామస్వామి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే ప్రగతి సాధ్యం

● జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్

నవతెలంగాణ-తాండూర్

పర్యావరణాన్ని పరిరక్షించడంతో ప్రగతిని సాధించవచ్చునని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ తెలిపారు. శుక్రవారం తాండూర్ కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటుచేసిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. తాండూర్ సీఐ కిరణ్ కుమార్ ఎంపీడీఓ శ్రీనివాస్ ఏఓ కిరణ్మయితోపాటు స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమం పండగ వాతావరణం తలపించింది. కస్తూర్బా విద్యార్థినులు అధికారులకు జాతీయ జెండాలు పట్టుకొని స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణంసమతుల్యతా, పకృతి వల్ల కలిగే లాభాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పెరుగుతున్న జనాభా పారిశ్రామికరణ అవసరాల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతిని మానవమనగడ ప్రశ్నార్థకం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో చెట్లు నాటే కార్యక్రమాన్ని విధిగా చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ అధికారులు గ్రామాల్లో చెట్లు నాటే కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా పూలు పండ్లు ఔషధ గుణాలకు సంబంధించిన మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఐకేపీ సిబ్బంది నాయకులు బాలయ్య, సూరం రవీందర్, మాసాడి శ్రీదేవి, ఉమారాణి, కస్తూర్బా ఎస్ఓ సుమన చైతన్య, ఎంపీఓ అనిల్ ఎస్ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

జైపూర్ : భీమారం మండలంలోని కాజిపల్లి జీపీలో శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ వన మహోత్సవం కార్యక్రమంలో 250 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఏపీఓ పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

జన్నారం : ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలని ఇందన్‌పల్లి



తాండూర్‌లో..

ఎఫ్ఆర్ఓ ఆఫీసొద్దీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇందన్‌పల్లి జడ్పీఎస్-ఎస్ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. ప్రభుత్వ పాఠశాల నుంచి ఇందన్‌పల్లి గ్రామంలో విద్యార్థులతో అటవీ అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పూర్తిస్థాయిలో సంరక్షించి వృక్షాలు తయారు చేసినప్పుడే మంచి ఫలితం ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ, డిఆర్ఓ హనుమంతరావు సెక్షన్ ఆఫీసర్ రవి, కృష్ణారావు, అమృతరావు, బీట్ ఆఫీసర్ ఎండీ ముజీబ్‌రబ్బాని, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో స్వఛదనం-పచ్చదనం

మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ మండల వ్యవసాయ శాఖ అధికారి సంగీత ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మొక్కలు నాటారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి నీరు పోసి సంరక్షించాలని సూచించారు. గ్రామంలో ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటించాలని సూచించారు కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లావణ్య పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, అంగన్వాడీ టీచర్లు జాడి సంజీవరాణి గంజాయిల జమున, ఫీల్డ్ అసిస్టెంట్ భూమయ్య హెల్త్ అసిస్టెంట్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యములో శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి తొలగించి పరిసరాలను శుభ్రం చేసి వివిధ రకాల పూలు పండ్ల మొక్కలను నాటారు. అనంతరం స్వచ్ఛదనం - పచ్చదనం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇన్‌చార్జి ఎం రామయ్య, అధ్యాపకులు అమరున్నీషా, జి శ్రీనివాస్, కె చంద్రకళ, కె జగన్ మోహన్, ఈ ప్రభాకర్, పి ప్రదీప్, ఎం కోటేశ్వర్, ఎస్ భానేష్ ఎండీ వజీర్, శ్రీకాంత్, అనిత, విద్యార్థిని విదార్థులు పాల్గొన్నారు.

తాండూర్ : బోయపల్లి పంచాయితీలో స్పెషల్ ఆఫీసర్ కిరణ్మయి శుక్రవారం మాజీ మండల అధ్యక్షులు మాసాడి శ్రీదేవితో కలిసి స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయితీ ఆఫీస్‌లో మొక్కలు నాటించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాసాడి తిరుపతి, ఎన్ఆర్ఈజీఎస్ ఎఫ్ఏ చంద్రయ్య పాల్గొన్నారు .



జన్నారంలో..



మందమర్రిలో..



జైపూర్‌లో..

బెల్లంపల్లి ఎమ్మెల్యేకు మావోయిస్టుల హెచ్చరిక లేఖ

నవతెలంగాణ-మంచిర్యాల

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తన వైఖరి మార్చుకొని ప్రజల సమస్యల పై దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్ట్ పార్టీ ప్రభాత్ పేరుతో విడుదల చేసిన లేఖ ఒకటి శుక్రవారం జిల్లాలో సంచలనంగా మారింది. మావోయిస్టు పార్టీ నాయకులూ విడుదల చేసిన లేఖలో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మంత్రి పదవి కోసం ఆరాట పడుతూ విదేశాలు తిరుగుతూ జల్సాలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేతిలో విసిగి పోయిన జనాలు వినోద్‌ను గెలిపిస్తే ఇతని చేష్టలకు నియోజకవర్గ ప్రజలు ఇంకా ఎక్కువ సమస్యలు ఎదుర్కొంటున్నారని, రౌడీలను, భూ కబ్జా దారులను ప్రోత్సహిస్తున్నాడని వినోద్‌పై మండి పడ్డారు. సింగరేణి క్వాటర్‌లకు ఇంటి నంబర్స్ ఇప్పిస్తామని వినోద్ అనుచరులు లక్షల్లో వసులు చేశారన్నారు. సింగరేణి క్వాటర్‌లకు ఇవ్వాల్సిన కరెంట్‌ను నిత్యం సింగరేణి యాజమాన్యం కట్ చేస్తుండడంతో కాలనీల వాసులు, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులు అంధకారంలో నలుగుతున్నారని, దోమలు బెడద, విష జ్వరాలతో కాలనీలోని వాసులు అవస్థలు పడుతుంటే వినోద్ మాత్రం విదేశాల్లో తిరుగుతూ జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నియోజక వర్గంలోని వేమనపల్లి మండలంలో పలు గ్రామాల్లోని ప్రజలకు పంట నష్టం, ఇండ్లు కూలి పోయి, ప్రభుత్వం అందించే నష్ట పరిహారం కోసం ఎదురు చూస్తుంటే ఈయన మాత్రం విందులు, వినోదాలు, షికార్లు చేస్తూ నియోజక వర్గ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నడని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని కలెక్టర్, రెవెన్యూ మున్సిపల్ అధికారులతో సమావేశం ఏర్పటు చేసి సింగరేణి క్వాటర్లకు పట్టాలు, ఇంటి నంబర్‌లు ఇవ్వాలని, సింగరేణి అధికారులు తొలగించిన కరెంట్‌ను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జైపూర్

మండలంలో ఎమ్మెల్యే వివేక్ పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. మండల కేంద్రంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడ ఆస్పత్రి కావాలని నన్ను కోరారని గుర్తుచేశారు. విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఈ ప్రాంతంలో నాలుగు బోర్లు వేయడం జరిగిందన్నారు. ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇంకా స్టాఫ్ కావాలన్న రిక్రూట్ చేసుకోవడానికి కలెక్టర్‌కు సూచించామన్నారు. చెన్నూర్ ప్రభుత్వ ఆస్పత్రిని కూడా 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. చెన్నూరులో ఏదైనా చికిత్స కావాలంటే ఇక్కడి వైద్యులు మంచిర్యాల ఆస్పత్రికి రిఫర్ చేస్తున్నారన్నారు. చెన్నూరు లోనే పూర్తి వైద్యం అందేలా డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. ఆస్పత్రకి వచ్చే పేషంట్లతో లవ్ అండ్ ఎఫెక్షన్‌తో డాక్టర్లు పనిచేయాలన్నారు. ప్రయివేటు ఆస్పత్రిలో 30 నుంచి 40 శాతం అధిక బిల్లులు వేస్తున్నారని మండిపడ్డారు. మా ప్రభుత్వం వచ్చాక 7వేల మంది స్టాఫ్ నర్సులను రిక్రూట్ చేసామని గుర్తుచేశారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కొందరు అత్యుత్సాహం ప్రదర్శించగా పార్టీ మండల అధ్యక్షుడు ఫయాజొద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, కుందారం మాజీ సర్పంచ్ సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలి



నవతెలంగాణ-జన్నారం

నేతకాని కులస్తులకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అమలు చేయాలని నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నేతకాని కులస్తులు గోదావరి పరివాహక ప్రాంతాలైన ఖమ్మం జిల్లా నుంచి నిజామాబాద్ జిల్లా వరకు 15 లక్షల వరకు నేతకాని కులస్తులు ఉన్నారన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీల వర్గీకరణను సమర్థిస్తూ తీర్పు వెల్లడించిందన్నారు. ఆ తీర్పును నేతకాని సమాజం స్వాగతిస్తుందన్నారు. నేతకాని జనాభాను గుర్తించి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి మా సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా సమాజంలో ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా విద్యా ఉద్యోగ రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నామన్నారు. కల్పిస్తూ న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రయివేటు రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించాలన్నారు. మా కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, బోర్లకుంట ప్రభుదాస్, జాడి గంగాధర్, దుర్గం శంకర్, మండల అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్, నాయకులు జునుగురు, మల్లేష్ దుర్గం అమృత రావు దుర్గం నందయ్య, బండారి స్వామి, రత్నం మాణిక్యం, దుర్గం లక్ష్మణ్, ఐరాగడ్డ ప్రేమ్ కుమార్, పెరుగు మహేందర్ పాల్గొన్నారు.

ఆదివాసులను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

● అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు

● ఘనంగా ఆదివాసీ దినోత్సవం

నవతెలంగాణ-లక్షెట్టిపేట

కుమురంభీం భీమ్ ఆశయాలు సాధించడానికి అంబేద్కర్ యువజన సంఘం నిరంతరం కృషి చేస్తుందని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలో గల కుమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసిన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దొంత నర్సయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు బిరుదుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, నాయకులు భైరం శ్రీనివాస్, అడ్వకేట్ రాజేష్ పాల్గొన్నారు.

జన్నారం : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసీ గిరిజన సంఘం తుడుం దెబ్బ నాయకులు ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని తొర్రే గిరిజన గ్రామంలో ఆదివాసీ సంఘం నాయకులు కుమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్



మంచిర్యాలలో..

చౌరస్తాలో ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేశారు. ఆదివాసీ సంఘ నాయకులు వెంకటేష్ హనుమంతరావు కాశీ పటేల్, అత్రం రాజకుమార్ పెంద్రేమ్ రాజేశ్వర్, ఆసునూరి చిన్నయ్య, పిట్టల రాజ్యం పాల్గొన్నారు.

దండేపల్లి : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా అంబేద్కర్ గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆదివాసీల జెండా ఆవిష్కరించి సంప్రదాయ నృత్యాలు చేశారు. అనంతరం ఆదివాసీ కోట్నాక తిరుపతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కనక జంగు, రాయిసెంటర్ జిల్లా నాయకుడు రాము, పద్మలపురి కాకు ఆలయ చైర్మన్ కుడిమేత సోము పాల్గొన్నారు.

మంచిర్యాల : పట్టణంలోని వైశ్య భవన్‌లో గుస్సాడి, దింసా నృత్యాలతో ఆదివాసీలు సందడి చేశారు. మంచిర్యాల జాయింట్ కలెక్టర్ సభవత్ మోతిలాల్ ముఖ్య అతిధిగా హాజరై ర్యాలీని ప్రారంబించారు. మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా నుంచి వైశ్య భవన్ వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో మడవి గంగారాం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకే రవి, ఆదివాసీ సంఘాల నాయకులూ మడవి వెంకటేష్, పెద్ది భార్గవ్, వెడ్మ కిషన్, గుర్రాల రాజవేను పాల్గొన్నారు.



దండేపల్లిలో..

దేశ సేవలో యువత ముందుండాలి

నవతెలంగాణ-మందమర్రి



యువత దేశ సేవ చేసేందుకు ముందుండాలని కాగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మహంత్ అర్జున్ సూచించారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మహంత్ అర్జున్ మాట్లాడుతూ నిరుద్యోగం, నిరక్షరాస్యత, ఆరోగ్య సమస్యలను దేశం ఎదుర్కొంటుందని ఈ సవాళ్లకు యువత పరిష్కారాలు కనుగొనడం జరుగుతుందని తెలిపారు. యువత ఏకమై దేశం కోసం పని చేయాలని సూచించారు. యువతకు సాధికారత కలిపిస్తూ దేశ ప్రగతి దిశగా పయనిస్తున్నామని తెలిపారు. భారతమాతకు విజయం యువశక్తి చిరకాలం జీవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి సురేందర్, కూకట్ల తిరుపతి, మాయ తిరుపతి, టింకు, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు గొడుగుల పంపిణీ



నవతెలంగాణ-మందమర్రి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బీజేపీ నాయకులు రవి సాగర్ దంపతులు గొడుగులను పంపిణీ చేసారు. శుక్రవారం మందమర్రి మండలం పొన్నారం గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ధారా రవి సాగర్ దంపతులు అందుగుల శ్రీనివాస్ యువసేన తరపున పాఠశాలలలోని విద్యార్థిని విద్యార్థులకు వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి సాగర్ దంపతులు మాట్లాడుతూ తనవంతుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిరు సాయం అందజేశామని, రానున్న రోజుల్లో ప్రభుత్వాలకి అతీతంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తమ వంతుగా ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. నాయకులు సంజీవరావు, బీజేవైఎం యూత్ అధ్యక్షులు పెండ్యాల రంజిత్, ఇదా లింగయ్య, పాఠశాల పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలో శనివారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా ఎంతరాయం ఉంటుందని ఏఈ స్వర్ణలగా తెలిపారు. కొండాపూర్ 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్నందున విద్యుత్ అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆశాలను వేధింపులకు గురి చేసిన

సూపర్‌వైజర్‌ను సస్పెండ్ చేయాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

నవతెలంగాణ-నస్పూర్

ఆశాలను వేధింపులకు గురిచేసిన సూపర్‌వైజర్ మధును సస్పెండ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆశా వర్కర్లను వేధింపులకు గురి చేసి, అసభ్యపదజాలంతో తిట్టిన షంషీర్ నగర్ యూపీహెచ్‌పీ సూపర్‌వైజర్ మధును విధుల నుంచి తొలగించాలని కలెక్టరేట్ ఎదుట ఆశాలు ఆందోళన చేపట్టారు. ధర్నా వద్దకు వచ్చిన డీఎంహెచ్ఓ హరీష్ రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఆశా వర్కర్లను వేధింపులకు గురి చేస్తు, అసభ్యపదజాలంతో తిట్టిన సూపర్ వైజర్‌ను వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని, అంతేకాకుండా జిల్లాలో ఆశాల పట్ల అధికారుల వేధింపుల ఆపాలని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమ్మక్కకు అధికారులు మెరుగైన వైద్యం అందించాలని, లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దండేపల్లి మండలం నర్సపూర్ గ్రామంలో రెండు నెలల క్రితం చనిపోయిన ఆశా వర్కర్ తీగల శ్యామల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, శ్యామల కూతురును ఆశా వర్కర్ గా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి(సీఐటీయూ) ఎస్ శోభ, ఆశాలు రాణి, నీరజ, కవిత, సునీత, సుజాత, నాగుబాయ్, విజయలక్ష్మి పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీలోని 17వ వార్డు ప్రజల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆ వార్డు కౌన్సిలర్ మేకలు దాసు అన్నారు. శుక్రవారం స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 17వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ వేణు, నస్పూర్ మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్‌కు వార్డు ప్రజలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు వార్డులో కటిక దుకాణం నుంచి పోచమ్మ గుడి వరకు రోడ్డు పూర్తిగా చెడిపోయి గుంతలుగా ఏర్పడి నీళ్ళు నిలచి ప్రజలందరికీ ప్రమాదాలు జరిగి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారి రామన్న, కుదారి శ్రీనివాస్, కొత్తపల్లి మహేష్, బోగే సుదర్శన్, వెంకన్న, శివ, నర్సింగ్ పాల్గొన్నారు.

ఐక్యమత్యంతో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-హాజీపూర్



తలా ఓ చెయ్యి వేసి అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించి ఛందనాపూర్ యువకులు ఐక్యతను చాటుకున్నారు. చందనాపూర్ గ్రామం ఎల్లంపల్లి ప్రాజెక్టులో 2014లో ముంపుకు గురయింది. గుడిపేట్ శివారులో పునరావాస కాలనీ ఏర్పాటు చేయడంతో ప్రభుత్వం అక్కడ ఒక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం అయితే నిర్మించారు. కానీ పూర్తి సౌకర్యాలు కల్పించలేక పోయారు. 8 ఏండ్లుగా ఆ గ్రామంలో అంగన్‌వాడీ ప్రారంభం కాలేదు. గ్రామంలోని గర్భిణులకు, 3 ఏళ్ల లోపు పిల్లలకు, తల్లులకు ఓ కేంద్రం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో స్థానిక యువకులు చెన్న తిరుపతి, దేవి రవీందర్, తిప్పని ఆశోక్, కందుల శంకర్, దొమ్మటి రవీందర్‌లు కలిసి అధికారులను ఒప్పించి, నిధులు సేకరించారు. అంగన్‌వాడీ భవనానికి మరమ్మత్తులు చేయించారు. రూ.50 వేల వరకు ఖర్చు చేసి నీటి ట్యాంక్, ఫ్యాన్, వంట గది, విద్యుత్ సరఫరా, టాయిలెట్స్ పునరుద్ధరించారు. అధికారులను పిలిచి శుక్రవారం ప్రారంభించారు. మొదటి రోజే 15 మంది పిల్లలు, తల్లులు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ విజయలక్ష్మి, అంగన్వాడీ సూపర్ వైజర్ సంధ్య, సెక్రటరీ సంధ్య, గుడిపేట సెక్రటరీ మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారిషెట్టి సంతోష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-నేరడిగొండ



మండలంలోని బుగ్గారం గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పిప్రి సభలో ప్రసంగించినందుకు ఎమ్మెల్యేని బుగ్గారం గ్రామస్తులు శుక్రవారం ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుగ్గారం గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ వస్తే మేము రైతులంతా బాగుపడతామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రికి విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారని, కచ్చితంగా లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసి రైతులకు నీళ్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాథోడ్ సజన్, వీడీసీ చైర్మెన్ రవీందర్‌రెడ్డి, రాథోడ్ సురేందర్, పండరి, గ్రామస్తులు, నారాయణ, పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జోగు రామన్నకు పరామర్శ

నవతెలంగాణ-జైనథ్



మాజీ మంత్రి జోగు రామన్న సోదరుడు జోగు పోతారెడ్డి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) నాయకులు, సీఐటీయూ నాయకులు శుక్రవారం వారి స్వగ్రామం దీపాయిగూడకు మాజీ మంత్రి జోగు రామన్నను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జోగు పోతారెడ్డి చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు ఆత్రం కిష్టన్న, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి, ఎస్.నవీన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ .సురేందర్, పండుగ పొచ్చన్న, దర్శనాల నగేష్ ఉన్నారు.

కుండి సేక్‌గూడ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి



నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండలంలోని కుండి సేక్‌గూడ గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామ యూత్ సభ్యులు కలెక్టర్ రాజర్షిషాకు విన్నవించారు. శుక్రవారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవం కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామం ఏర్పడి 78 సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డు, నీటి సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా గ్రామ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో యూత్ సభ్యులు కె.భీంరావ్, పరశురాం, కె.ఆనంద్‌రావ్, పి.గోవింద్‌రావ్ ఉన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-ఇచ్చోడ

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ సాధన పరిశీలించారు. ఈ సందర్భంగా రోజువారి ఓపి రిజిస్టర్‌తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సాధన మాట్లాడుతూ రోగులకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. గర్భిణులకు ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించి మాత్రలు, సిరప్‌లు ఇవ్వాలని సూచించారు. ఆమె వెంట మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పి ప్రశాంత్, హెల్త్ అసిస్టెంట్ కైలాష్, రాజుకిరణ్, సుభాష్ ఉన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదివాసులను అన్ని రంగాల్లో ముందుంచడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కుమురంభీం చౌక్‌లోని భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆదివాసుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పథకాల్లో తొలి ప్రాధాన్యత ఇచ్చేలా రూపకల్పన చేశారన్నారు. వెనకబడిన ఆదివాసులను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేలా అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. వాటిని తెలుసుకుంటూ ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ చైర్మెన్ సెడ్మకి ఆనంద్‌రావ్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, నాయకులు గంగారాం, మేస్రం కృష్ణ, వెంకట్‌రెడ్డి, ఏవన్, జహీర్ రంజానీ, శ్రీలేఖ పాల్గొన్నారు.

సోనాపూర్‌లో డ్రైడే



నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని సోనాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి డ్రైడే నిర్వహించారు. అనంతరం దోమల మందు పిచికారి చేయడంతో పాటు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి జ్వరాలు వచ్చిన వారిని గుర్తించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, ఏఎన్‌ఎం సునంద, కారోబార్ గోపాలరావు, గ్రామ సిబ్బంది, పెద్దలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎఈ కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి సబ్‌స్టేషన్‌ల నెలవారీ మరమ్మత్తుల కారణంగా ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మండలంలో కూడా..

అదేవిధంగా కాగజ్‌నగర్ మండలంలోని కోసిని, నజ్రుల్‌నగర్ 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ల మరమ్మత్తుల కారణంగా ఆయా స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రూరల్ ఎఈ జగన్మోహన్ తెలిపారు.

హత్యా.. ప్రమాదమా...

వ్యక్తి మృతిపై పోలీసుల మళ్లీ విచారణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలం బురదగూడ గ్రామంలో ఇటీవల మృతి చెందిన వ్యక్తి ఘటనపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఆ వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందాడా, లేక హత్యకు గురయ్యాడా అనే విషయంలో ఇపుడు పోలీసులు మళ్లీ విచారణ చేపడుతున్నారు. బురదగూడ గ్రామానికి చెందిన కొట్రంగి శ్యాంరావు అలియాస్ సాంబయ్య (36) ఈ నెల మూడో తేదీన తెల్లవారుజామున మృతి చెందాడు. అప్పట్లో పోలీసులు ప్రమాదవశాత్తు మంచం మీది నుండి కింద పడి మృతి చెందినట్లుగా కేసు నమోదు చేశారు. తర్వాత శ్యాంరావు మృతి పట్ల పలు అనుమానాలు రేకెత్తాయి. కుటుంబసభ్యుల మధ్య జరిగిన గొడవ శ్యాంరావు హత్యకు దారి తీసిందనే అనుమానాలు వస్తుండడం, దీనిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు అందడంతో పోలీసులు గురువారం మళ్లీ విచారణ ప్రారంభించారు. అతని మరణానికి రెండు రోజుల ముందు ఇంట్లో గొడవ జరిగినట్లు తెలుస్తోంది. అదే రోజు కాగజ్‌నగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి శ్యాంరావును తరలించారు. రెండు రోజుల అనంతరం అతని పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌కు తరలించారు. అక్కడ శ్యాంరావు మృతి చెందాడు. కాగా ఇంట్లో జరిగిన గొడవే శ్యాంరావు మృతికి కారణమనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. మృతుడు శ్యాంరావు మద్యానికి బానిస కావడంతో అతని భార్య ఏడాది కిందటే అతని నుండి విడిపోయి కాగజ్‌నగర్‌లోని తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. వీరికి తొమ్మిదేళ్ల బాబు ఉన్నాడు. శ్యాంరావు మృతి చెందిన సమయంలో అతని తల్లి భీంబాయి ప్రమాదవశాత్తు మంచం మీది నుండి కింద పడి శ్యాంరావు మృతి చెందినట్లు ఫిర్యాదు ఇచ్చింది. ఆ ఫిర్యాదు ఆధారంగానే అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. కాని ఇపుడు అతని మృతి పట్ల అనుమానాలు వస్తుండడంతో గురువారం మళ్లీ పోలీసులు గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు. అతని భార్య, కుమారుడిని కూడా పోలీసు స్టేషన్‌కు పిలిపించి విచారణ జరిపినట్లు తెలిసింది. ఏడాది కిందటే తాము విడిపోయామని, తమకు ఆ కుటుంబంతో ఎలాంటి సంబంధం లేదని మృతుని భార్య పోలీసుల ఎదుట స్పష్టం చేసినట్లు తెలిసింది. ఏది ఏమైనా పోలీసులు సమగ్ర విచారణ చేపడితే శ్యాంరావు మృతి విషయంలో ఒక స్పష్టత వచ్చే అవకాశముంది. దీనిపై కాగజ్‌నగర్ రూరల్ సీఐ రాంబాబును వివరణ కోరగా జిల్లా ఎస్పీ నుండి వచ్చిన ఆదేశాల మేరకు శ్యాంరావు మృతి పై మళ్లీ విచారణ చేపడుతున్నామని అన్నారు.

ఆదివాసుల అభ్యున్నతి కోసం ప్రభుత్వాల కృషి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదివాసుల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని, వాటిని సక్రమంగా అమలు చేసేలా అధికారులు కూడా కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని హీరసుక జాగృతి సమితి ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట నిర్వహించిన వేడుకల్లో ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి పాల్గొన్నారు. ముందుగా హీరసుక దేవునికి పూజలు చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించి కుమురంభీం, రాంజీగోండ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్, ఎస్పీలతో పాటు సంఘం నాయకులను సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసులు ఎక్కువగా ఉన్నారన్నారు. ప్రభుత్వం వారి మార్పుకోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. ఐటీడీఏను మరింత బలోపేతం చేస్తామని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క పిప్రిసభలో హామీ ఇచ్చారన్నారు. ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో గొప్పవని వాటిని భవితరాలకు అందించడంతో ఇలాంటి ఆదివాసీ దినోత్సవం ఎంతో దోహదం చేస్తుందన్నారు. మంత్రి సీతక్క సూచన మేరకు ఆదివాసులతో మమేకం అవుతూ వారి సమస్యల పరిష్కరం దిశగా పని చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఏటీడీఓ నిహారిక, హీరసుఖ జాగృతి సమితి అధ్యక్షుడు సిడాం రాంకిషాన్, నాయకులు మేస్రం కృష్ణ, బాపురావ్, ఆత్రం, అనసూయ పాల్గొన్నారు.

తలమడుగు : ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గిరిజన గ్రామాల్లో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో కుమురంభీం చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల కోసం పోరాటాలు చేసి మహనీయుడు కుమురంభీం అని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు దర్శు, గంగారాం, శంకర్, గోపాల్, సీతారాం, మాల సంక్షేమ సంఘం నాయకులు నేతుల గంగన్న, దిలీప్, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

మూడు నెలల జీతాలైనా ఇవ్వండి మహాప్రభో...

- ఐదు నెలలుగా జీతాలకు నోచుకోని మిషన్ భగీరథ ఆపరేటర్లు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఐదు నెలలుగా జీతాలు లేని మిషన్ భగీరథ ఆపరేటర్లు తమకు కనీసం మూడు నెలలు జీతాలైనా ఇవ్వాలని కోరుతున్నారు. అసలే చాలీ చాలని వేతనాలు, అందులో నెలల తరబడి పెండింగ్‌లో ఉండడంతో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోతున్నారు. అపెక్స్ ఇన్‌ఫ్రా లింక్ ఏజెన్సీ ద్వారా కాగజ్‌నగర్ డివిజన్‌లో మిషన్ భగీరథలో సూపర్‌వైజర్లు, పంప్, వాల్, కంప్యూటర్ ఆపరేటర్లు, లేబర్లుగా ఐదేళ్ల క్రితం 120 మంది నియమితులయ్యారు. ప్రస్తుతం ఐదు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎపుడు అడిగినా రేపిస్తాం, మాపిస్తాం అంటూ ఏజెన్సీ నిర్వాహకులు మాటలు చెపుతూ తమతో పని చేయించుకుంటున్నారే తప్ప వేతనాలు ఇవ్వడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 1, 2 తేదీలలో డివిజన్‌లోని ఏడు మండలాల ఆపరేటర్లు మంచినీటి సరఫరా ఆపి నిరసన వ్యక్తం చేశారు. దీనితో నిర్వాహకులకు ఈ నెల 8వ తేదీన ఒక నెల, 28వ తేదీన రెండో నెల, వచ్చే నెల పదో తేదీన మూడో నెల జీతం చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ఆపరేటర్లు మళ్లీ విధులకు హాజరవుతున్నారు. కాని 8వ తారీఖు గడిచిపోయినా సిబ్బందికి జీతాలు చెల్లించలేదు. దీనితో మళ్లీ వీరు గురువారం నుండి విధులకు గైర్హాజరవుతున్నారు. తమకు జీతాలు చెల్లించేవరకు తాము విధులకు హాజరు కాబోమని సిబ్బంది జంషీద్, శివ, రమేష్, సాకీర్, ఇర్ఫాన్, గోపి, రమణ, రవికుమార్, ప్రసాద్, నాగేందర్, అజహర్, ఇక్రం స్పష్టం చేస్తున్నారు.

తపాల శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తలమడుగు

తపాలా శాఖ అందిస్తున్న ఇన్సూరెన్స్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముడుపు కేదారేశ్వర్‌రెడ్డి, పోస్టల్ అధికారి తలార్ల రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని భరంపూర్‌లో గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా చిన్న మొత్తాల పొదుపు ప్రారంభిస్తే భవిష్యత్తు ఎంతో బాగుంటుందని తెలిపారు. తపాల శాఖ అనేక రకాల సేవలు, సేవింగ్ అకౌంట్, ఇన్సూరెన్స్ పాలసీ వలన కలిగే లాభాలతో పాటు బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుకన్య సమృద్ధి ఖాతాల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంజిత్‌రెడ్డి, సామ పోతారెడ్డి, ప్రతాప్, మల్లారెడ్డి, నాగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రెడ్డి, పోస్టల్ అధికారులు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : కేంద్ర ప్రభుత్వ పోస్టల్ బీమా చేసుకోవడంతో బోలెడు ప్రయోజనాలు పొందవచ్చునని ఆ శాఖ పోస్టల్ ఐపీఓ రాజురెడ్డి అన్నారు. ఆ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ధనోర(బి) గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అనేకమంది యాక్సిడెంట్ ప్రమాదంలో తమ ప్రాణాలు కోల్పోతున్నా సంఘటనలు మనం చూస్తూనే ఉన్నామన్నారు. ఇంటి పెద్ద దిక్కునే కోల్పోతే ఆ కుటుంబం బాధలు వర్ణనాతీతమన్నారు. దాని నిర్మూలన కోసం ప్రతి రోజు కూలీ చేసే కార్మికుడి నుంచి వ్యవసాయం, చిన్న చిన్న వ్యాపారం చేసే వారికి ఎంతో లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజేష్ కుమార్, ఎంట రమేష్, బీపీఎం దిలీప్, శేషాద్రి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు.



ఎరువుల కోసం బారులు తీరిన రైతులు

నవ తెలంగాణ - లోకేశ్వరం

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే రైతులు బారులు తీరారు. రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయని గురువారం అధికారులు తెలపడంతో ఎరువులు అందుతాయో లేదో అనే భయంతో రైతులు క్యూలైనులో నిలబడ్డారు. లైన్‌లో నిలబడలేని రైతులు చెప్పులు వరుసలో పెట్టి ఎరువుల కోసం వేచి చూశారు. అధికారులు 10గంటలకు కార్యాలయానికి వచ్చిన తర్వాత సరిపడా ఎరువులు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. ఒకరి తర్వాత ఒకరు వచ్చి ఆధార్ కార్డు సంఖ్యను నమోదు చేసుకొని డబ్బులు చెల్లించి రశీదు తీసుకోవాలన్నారు.

ఎకరానికి రూ.50లక్షలు, ఉద్యోగం ఇవ్వాలి

- కలెక్టరేట్ ఎదుట రైతుల నిరసన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ కోసం గతంలో 102 ఎకరాలు తీసుకొని ఇప్పటి వరకు నిర్మించలేదని, ఇప్పుడు 664 ఎకరాల కోసం రైతులకు నోటీసులు పంపారని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బండి దత్త్రాత్రి తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం ఎకరానికి రూ.50లక్షలు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బండి దత్త్రాత్రి మాట్లాడుతూ గతంలో సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో భూములు తీసుకొని ఫ్యాక్టరీ నిర్మించలేదని, దీంతో సాగు భూములు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరోసారి భూములు కావాలని రైతులకు నోటీసులు పంపిన అధికారులు ఎకరానికి రూ.50లక్షలతో పాటు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలన్నారు. జీవనోపాధి కోల్పోకుండా రైతులకు సహకరించాలన్నారు. భూములకు బదులు భూములు లేదా ఎకరానికి రూ.50 లక్షలు, ఇంటికో ఉద్యోగం ఇస్తేనే భూములను ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వామి, మోహన్, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

మొరం టిప్పర్లకు జరిమానా



నవతెలంగాణ-తలమడుగు

కజర్ల శివారు ప్రాంతంలో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్న టిప్పర్ యజమానులకు రెవెన్యూ, మైనింగ్ అధికారులు జరిమానా విధించారు. శుక్రవారం అక్రమ తవ్వకాల గురించి తెలుసుకొని అధికారులు అక్కడికి చేరుకొని రూ.2192 జరిమానా విధించామని రెవెన్యూ సిబ్బంది రోహిదాస్, నరేందర్, లింగన్న, మైనింగ్ అధికారులు తెలిపారు. కజ్జర్ల గ్రామ శివారు ప్రాంతంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూముల్లో చాలా కాలంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కోట్ల రూపాయల మొరం తరలిపోతోంది. గుర్తుకొచ్చినప్పుడల్లా అధికారులు తూతూమంత్రంగా జరిమానా విధిస్తూ వాహనాలను వదిలేస్తున్నారు. శుక్రవారం కూడా కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు కోట్ల విలువైన మొరం కొల్లగొట్టిన వాహనాల యజమానులకు కేవలం వందల్లో జరిమానా విధించారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లాధికారులు మొరం తవ్వకాలకు అడ్డుకట్ట వేసి ప్రకృతి సంపదను కాపాడాలని మండలవాసులు కోరుతున్నారు.

ఆదివాసీ చట్టాలను సక్రమంగా అమలు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదివాసుల కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన వాటిని సక్రమంగా అమలు చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గోడం గణేష్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ భవనంలో సభను నిర్వహించారు. ముందుగా కుమురంభీం కాలనీ నుంచి గుస్సాడి, ఆదివాసీ సంస్కృతి ప్రకారం డోలు, కిక్కిరి వాయిస్తూ ర్యాలీగా సభ స్థలి వరకు వచ్చారు. అనంతరం సభ స్థలిలో కూడా గుస్సాడీలు నత్యాలు సంస్కృతిని చాటారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ కార్యానిర్వహణ అధ్యక్షుడు గోడం గణేష్ మాట్లాడుతూ ఆదివాసుల కోసం అనేక చట్టాలున్న పాలకులు వాటిని కాలరాస్తు అడవుల నుంచి గిరిజనులను దూరం చేసే యత్నం చేస్తున్నారని అన్నారు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన ఆదివాసులు నేటి అదే జంగల్ జమీన్ కోసం ఉద్యమించాల్సి వస్తుందన్నారు. రాజ్యాంగలో పొందుపరిచిన విధంగా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోడు సాగుదారులకు పొడు పట్టాలివ్వాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారికి పట్టాలివ్వాలని, జీఓ నెంబర్ 3ను అమలు చేయాలని, విద్యార్థులకు ఉన్నత చదువులకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ నిహారిక, తుడుం దెబ్బ నాయకులు వెట్టి మనోజ్, గోడం రేణుక బాయి, ఉయిక ఇందిరా, మర్సకోల అశోక్, సలాం వరుణ్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రాంబాబు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని ప్రభుత్వ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బండి రాంబాబు బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన వీరస్వామిని సాధారణ బదిలీలలో భాగంగా హైదరాబాద్‌కు బదిలీ చేశారు. నిర్మల్ పాలిటెక్నిక్ కళాశాల మెకానికల్ బ్రాంచ్ హెచ్‌ఓడీ బండి రాంబాబును ఈ కళాశాల ప్రిన్సిపాల్(ఓఎస్డీ)గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కళాశాల బృందం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలలో 12న స్పాట్

కళాశాలలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 12న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచెస్‌లలో సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈ నెల 11లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నేడు రెండోయ శనివారం కూడా కళాశాలలో సంబంధిత సిబ్బందిని స్పాట్ అడ్మిషన్ అప్లికేషన్స్ తీసుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

బుద్ధదేవ్‌కు నివాళులు



నవతెలంగాణ-కాగజ్‌నగర్
పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్యకు స్థానిక సీపీఐ(ఎం) నేతలు నివాళులు అర్పించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుద్ధదేవ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా బుద్ధదేవ్ 11 ఏళ్ల పాటు కొనసాగారని, నిరంతరం ఆయన ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంజం ఆనంద్‌కుమార్, ముంజం శ్రీనివాస్, చాపిలె సాయికృష్ణ, వసాకె సాయి, ఊట్ల రవికుమార్ పాల్గొన్నారు.

ముత్యంపల్లిలో స్వచ్ఛదనం-పచ్చదనం

నవతెలంగాణ - కాసిపేట
మండలంలోని ముత్యంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఆవరణలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి దోమల మందు పిచికారి చేయించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా అమృత్ సరోవర్ దగ్గర మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మల్లేష్, పంచాయతీ కార్యదర్శి మేఘన, ప్రిన్సిపాల్ అంది నాగమల్లయ్య, ఎఫ్ఏ గంగ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు శిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ మండల నాయకులు మంద వెంకటేష్, బాకి నరేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా సతీష్‌కుమార్ బాధ్యతలు

నవతెలంగాణ-మందమర్రి
మందమర్రి నూతన తహసీల్దార్‌గా సతీష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్ నూతన తహసీల్దార్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్‌కు పూల బొకే అందించి అభినందనలు తెలిపారు. అంతకుముందు బదిలీపై వెళ్తున్న తహసీల్దారును కార్యాలయ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ప్లాస్టిక్ కవర్లు అందజేత

నవతెలంగాణ-కాగజ్‌నగర్
వర్షాలకు ఇండ్లు కురవకుండా ఉండేందుకు ఇళ్ల పైకప్పులపై వేసే కవర్లను నిరుపేద వికలాంగులకు గురువారం పోలీసులు అందించారు. నిరుపేద వికలాంగులు పోలీసులను ఆశ్రయించి తమ సమస్యను వివరించగా, పోలీసులు-మీ కోసం కార్యక్రమంలో భాగంగా టౌన్ సీఐ శంకరయ్య వీటిని అందించారు. పది మంది వికలాంగులకు వీటిని అందించినట్లు ఈ సందర్భంగా సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అంజయ్య, మహేందర్, రాజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



ముగిసిన స్వచ్ఛదనం-పచ్చదనం

నవతెలంగాణ-కాగజ్‌నగర్
రాష్ట్ర ప్రభుత్వం గత వారం రోజులుగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. చివరి రోజు కాగజ్‌నగర్ అటవీ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల (ఓల్డ్)లో విద్యార్థులకు చెట్ల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ఎఫ్‌డీఓ అప్పలకొండ, ఎఫ్ఆర్ఓలు జి దేవిదాస్, ఇక్బాల్ హుస్సేన్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు నసీర్ తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న జీఎంకు సన్మానం

నవతెలంగాణ-మందమర్రి
ఏరియా జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై జీఎం ఎన్విరాన్మెంట్ అధికారిగా హైదరాబాద్ వెళ్తున్న జీఎం మనోహర్‌ను శుక్రవారం జీఎం కార్యాలయంలో ఏరియా సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు వేర్వేరుగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియా అభివృద్ధితో పాటు కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉత్పత్తి లక్ష్య సాధనకు జీఎం ఎంతోగానో కృషి చేశారని కొనియాడారు. అనంతరం సింగరేణి ఏరియా హాస్పిటల్ ఏసీఎంఓ డా.ఉష కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌కు బదిలీపై వెళుతున్న సందర్భంగా అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం



నవతెలంగాణ-కాగజ్‌నగర్
ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని డాడానగర్ చౌరస్తాలో ఉన్న కుంరంభీం విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు భీం విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జయదేవ్ అబ్రహం, సభ్యులు తాజుద్దీన్, నర్సయ్య, ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు అల్లి రాజయ్య, సభ్యులు నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-జన్నారం
మండలం మిత్రచారిటీ సభ్యులు జాటోత్ ఉపేందర్ (సిరికొండ తహసీల్దార్) సౌజన్యంతో సింగరాయిపేట గ్రామంలోని నాయక గూడా, గొండ్ గూడ ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, కంపాక్స్ బాక్స్ పెన్స్ పెన్సిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర చారిటీ కోశాధికారి కొల్లూరి కమలాకర్, మాజీ ఎంపీటీసీ లలిత హనుమంతరావు, గ్రామ పటేల్ ఆడాయి జంగు, రామారావు, సందీప్, జమున పాల్గొన్నారు.



ఆదివాసుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్
జిల్లాలోని ఆదివాసీ తెగలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో పాటు ఇతర అధికారులకు ఆదివాసీ సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ నెం 3ను పునరుద్ధరించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో గిరిజన సంక్షేమ పాఠశాలలను కూడా చేర్చాలన్నారు. గిరిజన రైతులకు రుణమాఫీ, రైతు బీమా అమలు చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో అంతర్గత రహదారులు నిర్మించడంతో పాటు పూర్తికాకుండా అటవీ అనుమతుల కోసం ఎదురుచూస్తున్న రహదారులకు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ట్రైకర్ రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. కుమురం భీం స్టడీ సర్కిల్‌కు నిధులు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని గిరిజనుల కోసం ప్రత్యేకంగా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు బుర్స పోచయ్య, కుర్సింగ మోతీరామ్, సిడాం అర్జు, సుంకే కిష్టయ్య, బొమ్మెన దశరథ్, పెందూర్ సుధాకర్, ఆత్రం భీంరావు, పుర్క మాణిక్‌రావు, మడావి గుణవంతరావు పాల్గొన్నారు.

సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త

నవతెలంగాణ-జైపూర్
సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు క్రిటికల్ జబ్బులకు ఇక నుండి అన్ లిమిటెడ్ ట్రీట్ మెంట్‌కు యాజమాన్యం అంగీకరించినట్లు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అలవందర్ వేణు మాధవ్ ప్రకటనలో పేర్కొన్నారు. గుండె, పక్షవాతం, మూత్రపిండాలు, క్యాన్సర్, ఎయిడ్స్, నరాల సంబంధించిన వాటికి అపరిమిత ఖర్చును సీపీఆర్ఎస్ మెడికల్ కార్డులో ఉన్న రూ.8 లక్షల నిమిత్తం లేకుండా యాజమాన్యం భరించాలని సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ ఏప్రిల్ 11వ తేదీన సీపీఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డులో చర్చించడం జరిగిందని తెలిపారు. ఇందుకు సింగరేణి యాజమాన్యం కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ ఫర్ నాన్ ఎగ్జిక్యూటివ్(మాడి ఫైడ్) ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

కాగజ్‌నగర్ ఎఫ్ఆర్ఓ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-కాగజ్‌నగర్
కాగజ్‌నగర్ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా జి దేవిదాసు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన హైదరాబాద్ స్టేట్ విజిలెన్స్‌లో రేంజ్ అధికారిగా పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. మంచిర్యాల ఫ్లయింగ్ స్క్వాడ్ రేంజ్ అధికారి రమాదేవి ఇక్కడ ఇన్‌ఛార్జి రేంజ్ అధికారిగా ఇన్నాళ్లు పని చేశారు. ప్రస్తుతం దేవిదాసు రాకతో రమాదేవి ఆమె రెగ్యులర్ పోస్టు అయిన మంచిర్యాల ఫ్లయింగ్ స్క్వాడ్ రేంజ్ అధికారిగా వెళ్లిపోయారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



నవతెలంగాణ-సారంగాపూర్
పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కందూర్ శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవం - స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలని సూచించారు.

మండలంలో ప్రత్యేకాధికారి పర్యటన



నవతెలంగాణ-హాజీపూర్
స్వచ్ఛదనం - పచ్చదనం జిల్లా ప్రత్యేకాధికారి ఇల్లంబర్తి మండలంలో పర్యటించారు. కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి రాపల్లి, గుడిపేట్, నమ్నూరు గ్రామాల్లో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఆయా గ్రామాల్లో పారిశుధ్యంపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. డంపింగ్ యార్డ్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ, గణపతి, డీపీఓ వెంకటేశ్వర్‌రావు, డీఆర్డీఓ కిషన్, డీఎల్‌పీఓ రాణి, మండల అధికారులు పాల్గొన్నారు.

గల్ఫ్ బాధితునికి అండగా ఎమ్మెల్యే రామారావు పటేల్



నవతెలంగాణ-భైంసా
ఏజెంట్ మాయమాటలకు మోసపోయిన ముధోల్ మండలం రువి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్‌కు ఎమ్మెల్యే అండగా నిలిచాడు. కువైట్‌లోని ఎడారి ప్రాంతంలో చిక్కుకుపోయిన నాందేవ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సంబంధిత కేంద్ర మంత్రితో మాట్లాడారు. అదేవిధంగా ఈ విషయాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి తెలిపారు. త్వరలోనే బాధితున్ని తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది. కూతురు పెళ్లికి అప్పులు కావడంతో అవి తీర్చడానికి కువైట్ వెళ్లిన బాధితుడు మండుటెండలో ఒంటెలు కాస్తూ విలవిల్లాడుతున్నాడు.